

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు

# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్:
మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక



మోటపలుకుల వెంకట్-తెలంగాణ జీవగడ్డ ఎడిటర్

ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 02-02-2026 సంపుటి :02 సంచిక : 111 పేజీలు :02 వెల : 3.00


# కలలో కూడా అనుకోలేదు

## కేసీఆర్ భావోద్వేగం

**హైదరాబాద్, ఫిబ్రవరి 1:** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారిస్తు న్నారు. ఆన్ కెమెరా విచారణ జరుగుతోంది. అయితే, సిట్ విచారణకు ముందు పార్టీ నాయకులతో లంచ్ మీట్‌లో పాల్గొన్నారు కేసీఆర్. ఈ సందర్భంగా గులాబీ బాస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నందినగర్ నివాసం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశానని.. ఉద్యమ రచన చేసిన ఈ ఇంటి గదిలోనే విచారణ ఎదురు కోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారురాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు.



2లో



## దేశంలో వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్

ఇంటర్నెట్ డెస్క్: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై 2026-27 లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్ అని ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు.

2లో



# సిట్‌కు సహకరించండి

## తప్పు చేస్తే శిక్ష అనుభవించండి
## ఎంపీ చామల కిరణ్

బీఆర్ఎస్ నేతలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు చేరిపివేసి ఇప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు వస్తుందా అని ఫైర్ అయ్యారు.హైదరాబాద్, ఫిబ్రవరి 1: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... 'పింకీలకు నా సూటి ప్రశ్న' అంటూ గులాబీ నేతలను ఉద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే తెలంగాణ ఆత్మ గౌరవం అంటూ లబోదిబోమంటున్నారని.. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ కోసం ఇజ్రాయిల్ నుంచి పరికరాలు కొనుగోలు

2లో

# సౌమ్య మృతి

## నిందితులపై కఠిన చర్యలకు సీఎం ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 1:**

ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్య మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

2లో



తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక



# సౌమ్య మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 1:
ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో సౌమ్య ప్రాణాలు కోల్పోవడంపై సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. సౌమ్య మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

సౌమ్య మృతి బాధాకరం: సుదర్శన్ రెడ్డి

ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సంతాపం ప్రకటించారు. సౌమ్య మృతి చెందడం బాధాకరమన్నారు. గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడిన సౌమ్యను కాపాడుకునేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేసిందని తెలిపారు. మత్తు పదార్థాల రవాణా, వినియోగంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోందన్నారు. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.

తొమ్మిది రోజులు మృత్యువుతో పోరాడి

నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్లను పట్టుకునే ప్రయత్నంలో గాయపడిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందారు. దాదాపు తొమ్మిది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన సౌమ్య.. శనివారం రాత్రి మరణించారు. జనవరి 23న రాత్రి మాధవనగర్ వద్ద సౌమ్యను గంజాయి ముఠా కారుతో ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడ్డ సౌమ్యను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడటంతో ఒక కిడ్నీ, ప్లీహం తొలగించారు నిమ్స్ వైద్యులు. అయితే చికిత్స పొందతూ పరిస్థితి విషమించడంతో సౌమ్య మృతి చెందారు. సౌమ్య మృతితో ఆమె స్వగ్రామం మోస్రలో విషాద ఛాయలు అలముకున్నాయి. సాయంత్రానికి సౌమ్య మృతదేహం స్వగ్రామానికి చేరనుంది. సౌమ్య తల్లిదండ్రులు గాజుల సాయిలు, చంద్రకళలు వారాంతపు సంతలో వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. 2024 బ్యాచ్‌కు చెందిన సౌమ్యకు మొదటి పోస్టింగ్ నిజామాబాద్‌లోనే.

# దేశంలో వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్

బడ్జెట్‌పై పార్లమెంట్ వేదికగా స్పందిస్తానని రాహుల్ గాంధీ అన్నారు. అయితే, ఈ బడ్జెట్ నిస్సారంగా ఉందని కాంగ్రెస్ విమర్శించింది.ఇంటర్నెట్ డెస్క్: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై 2026-27 లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇది దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్ అని ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు.'యువతకు ఉద్యోగాలు లేవు, కుంగుతున్న తయారీ రంగం, పెట్టుబడులను వెనక్కు తీసుకుంటున్న ఇన్వెస్టర్లు, సంక్షోభంలో రైతాంగం, అంతర్జాతీయ సంక్షోభాలతో ఎదురవుతున్న ముప్పు.. వీటన్నిటినీ బడ్జెట్‌లో పట్టించుకోలేదు. ఇది తప్పులు సరిదిద్దుకోలేని బడ్జెట్, దేశంలోని వాస్తవ సంక్షోభాలను పట్టించుకోని బడ్జెట్' అని ఎక్స్ వేదికగా ఘాటు విమర్శలు చేశారు.అయితే, కాంగ్రెస్ పార్టీ మాత్రం బడ్జెట్‌పై విమర్శలు ఎక్కుపెట్టింది. బడ్జెట్ నిస్సారంగా ఉందని కామెంట్ చేసింది. 'బడ్జెట్ మొత్తాన్ని ఇంకా చదవాల్సి ఉన్నప్పటికీ 90 నిమిషాల బడ్జెట్ ప్రసంగాన్ని గమనిస్తే ఇది అంచనాలను అసలేమాత్రం అందుకోలేదనే చెప్పాలి. పూర్తి నిస్సారంగా ఉంది. బడ్జెట్‌లో పారదర్శకత లోపించింది. ముఖ్య పథకాలు, కార్యక్రమాలకు నిధుల కేటాయింపుపై స్పష్టత లేదు' అని కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేశ్ విమర్శించారు.
అంతకుముందు, మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రసంగిస్తూ బడ్జెట్‌ను సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా అభివర్ణించారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దూసుకుపోతోందని అన్నారు. ప్రభుత్వం తన బాధ్యతలన్నిటినీ నెరవేరుస్తుందని హామీ ఇచ్చారు. 2014లో ఎన్డీయే అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ దేశం ఆర్థిక క్రమశిక్షణతో సుస్థిరాభివృద్ధి బాటలో సాగుతోందని అన్నారు

# కలలో కూడా అనుకోలేదు-కేసీఆర్ భావోద్వేగం



హైదరాబాద్, ఫిబ్రవరి 1:
ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఆన్ కెమెరా విచారణ జరుగుతోంది. అయితే, సిట్ విచారణకు ముందు పార్టీ నాయకులతో లంచ్ మీట్‌లో పాల్గొన్నారు కేసీఆర్. ఈ సందర్భంగా గులాబీ బాస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నందినగర్ నివాసం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశానని.. ఉద్యమ రచన చేసిన ఈ ఇంటి గదిలోనే విచారణ ఎదురుకోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారురాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు. ఇదే గదిలో ఎంతో మందితో చర్చలు జరిపానని.. అలాగే ఈ గదిలోనే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వ్యూహ రచన చేశామని ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్నారు మాజీ ముఖ్యమంతి. ఇప్పుడు ఇదే గదిలో విచారణను ఎదుర్కోవడం దురదృష్టకరమంటూ పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు.కాగా.. నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను ఐదుగురు సభ్యుల సిట్ బృందం ప్రశ్నిస్తోంది. భవనంలోని రెండో ఫ్లోర్‌లో విచారణ జరుగుతోంది. విచారణ నేపథ్యంలో నందినగర్ నివాసం పరిసరాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావును సిట్ విచారించి, స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు ఎక్కడికక్కడ వారిని అడ్డుకుని అరెస్టులు చేశారు.

# సిట్‌కు సహకరించండి-తప్పు చేస్తే శిక్ష అనుభవించండి



బీఆర్ఎస్ నేతలపై ఎంపీ చామల కిరణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు చేరిపివేసి ఇప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు వస్తుందా అని ఫైర్ అయ్యారు.
హైదరాబాద్, ఫిబ్రవరి 1: ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సీఎం కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆందోళనలపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ... 'పింకీలకు నా సూటి ప్రశ్న' అంటూ గులాబీ నేతలను ఉద్దేశించి పలు ప్రశ్నలు సంధించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే తెలంగాణ ఆత్మ గౌరవం అంటూ లబోదిబోమంటున్నారని.. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ కోసం ఇజ్రాయిల్ నుంచి పరికరాలు కొనుగోలు చేస్తారా అని నిలదీశారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లో సీసీ కెమెరాలు బంద్ చేసి పరికరాలు, ఫైల్స్ ధ్వంసం చేసి మూసీ నదిలో, వికారాబాద్ అడవుల్లో పడేయాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో పింకీలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎవరినీ ఎదగకుండా చేద్దామనే కుట్ర చేశారని ఎంపీ ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్ ఆధారాలు చేరిపేసి ఇప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు వస్తుందా అని ఫైర్ అయ్యారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ పౌర హక్కులు హరించబడ్డాయని.. ప్రతిపక్ష నాయకులు, అధికారులు, సొంత బిడ్డ, అల్లుడి ఫోన్ ట్యాప్ చేశారని విమర్శించారు. తెలంగాణలో అరాచక పాలన చేశారని కవిత చెప్పారని తెలిపారు. టీఆర్ఎస్ పేరులో తెలంగాణ అనే పదాన్ని తీసివేసి బీఆర్ఎస్ అని పెట్టినప్పుడు తెలంగాణ ఆత్మగౌరవం ఎక్కడికి పోయిందని నిలదీశారు. తెలంగాణ ప్రజలకు ముళ్ళు గుచ్చుకుంటే పంటితో తీస్తా అని కేసీఆర్ చెప్పారని.. తెలంగాణ అమరవీరులను విస్మరించినప్పుడు కేసీఆర్‌కు తెలంగాణ ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా అని ఎంపీ ప్రశ్నలు సంధించారు.ఎంపీ అడిగిన ప్రశ్నలివే..'గద్దర్‌ను నీ గేటు దగ్గర ఆపినప్పుడు ఆత్మగౌరవం ఎటు పోయింది. తెలంగాణ జేఏసీ చైర్మన్ కోదండరాంను అర్ధరాత్రి తలుపులు బద్దలు కొట్టి తీసుకువెళ్లినప్పుడు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా..? మహమూద్ అలీ హోంమంత్రిగా ఉంటే ప్రగతి భవన్ గేటు బయట నుంచి వెనక్కి పంపలేదా...? బీసీ బిడ్డ ఈటెల రాజేందర్‌ను మానసికంగా క్షోభ పెట్టలేదా...? మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేశారు కదా...? ఉచిత బస్సుల విషయంలో మహిళలను కించపరిచే విధంగా కేటీఆర్ మాట్లాడినప్పుడు ఆత్మ గౌరవం ఎటు పోయింది? ఎప్పటికీ మేమే అధికారంలో ఉంటాము. ఫోన్ ట్యాపింగ్‌లు చేస్తామని విర్రవీగారు. ఆడ బిడ్డల తల్లులు వచ్చి మా బిడ్డల భవిష్యత్ ఏంటి అని అడిగితే మా కోసం కన్నారా అని అన్నప్పుడు కేటీఆర్‌కు ఆత్మ గౌరవం గుర్తుకు రాలేదా...? నిరసనల పేరుతో తెలంగాణ ప్రజల ముందు డ్రామాలు చేస్తున్నారు' అంటూ ఎంపీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
కేసీఆర్ తెలంగాణ జాతిపిత కాదు..తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌ను తరిమికొట్టి ఆత్మ గౌరవాన్ని కాపాడారని ఎంపీ అన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మోసం చేయలేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత కాదన్నారు. తెలంగాణ రాగానే తన కుటుంబంలో ఐదుగురికి కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారని.. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేశారని విమర్శించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణను దోచుకున్నారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ సీఎంకు తెలియకుండా జరగదని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రభాకర్ రావు ఎందుకు పారిపోయారని నిలదీశారు. బీఆర్ఎస్ పదేళ్ల విధ్వంసం తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. డ్రామారావు.. అగ్గిపెట్టె డ్రామాలు బంద్ చేయాలి అంటూ ఎద్దేవా చేశారు. కేసీఆర్ రాయలసీమ వెళ్లి రతనాలసీమను చేస్తాను అని అన్నప్పుడు తెలంగాణ ఆత్మ గౌరవం ఎటు పోయిందని అడిగారు. 'సిట్‌కు సహకరించండి, తప్పు చేస్తే శిక్ష అనుభవించండి' అని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.





# ఆస్ట్రేలియా ఓపెన్ 2026

## అల్కరాస్‌దే టైటిల్



ఆస్ట్రేలియా ఓపెన్ 2026 ఫైనల్‌లో కార్లోస్ అల్కరాస్ సంచలన విజయం సాధించాడు. పురుషుల టెన్నిస్‌లో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడిగా అల్కరాస్ చరిత్ర సృష్టించాడు. ఫైనల్ మ్యాచ్‌లో సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్‌పై అల్కరాస్ విజయం సాధించాడు. ఇంటర్నెట్ డెస్క్: ఆస్ట్రేలియా ఓపెన్ 2026 ఫైనల్‌లో కార్లోస్ అల్కరాస్ సంచలన విజయం సాధించాడు. పురుషుల టెన్నిస్‌లో కెరీర్ గ్రాండ్‌స్లామ్ పూర్తి చేసిన అతి పిన్న వయస్కుడిగా అల్కరాస్ చరిత్ర సృష్టించాడు. ఫైనల్ మ్యాచ్‌లో సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్‌పై 2-6, 6-2, 6-3, 7-5 తేడాతో అల్కరాస్ విజయం సాధించాడు.టెన్నిస్ చరిత్రలో అత్యధిక (25) గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిళ్లు సాధించాలనుకున్న జకోవిచ్‌కు మరోసారి నిరాశే ఎదురైంది. ప్రస్తుతం 24 టైటిళ్లతో ఉన్న నొవాక్.. 25వ టైటిల్ కోసం చాలా కష్టపడుతున్నాడు. చివరగా 2023లో యూఎస్ ఓపెన్ గెలిచాక.. అతడు మళ్లీ గ్రాండ్‌స్లామ్ కొట్టలేకపోతున్నాడు. జకోవిచ్‌కు ఆస్ట్రేలియన్ ఓపెన్ ఫైనల్‌లో ఇది తొలి ఓటమి. అంతకుముందు ఈ టోర్నమెంట్‌లో ఫైనల్ చేరిన పదిసార్లూ అతడు విజేతగా నిలవడం విశేషం.

తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్:
మోటపలుకుల వెంకట్
డిజిటల్ పత్రిక









# ఇక్కడ..
## నాకు ఆ కష్టాలు తప్పలేదు

ఆమె కళ్లు మాట్లాడతాయి. ఆమె చిరునవ్వు కోటి భావాలను పలికిస్తుంది. పుష్కర కాలం క్రితం విక్రమ్ 'నాన్న' సినిమాలో చిట్టి పాపగా మనందరి హృదయాలను కొల్లగొట్టిన ఆ చిన్నారి ఇప్పుడు గ్లోబల్ బాక్సాఫీసును షేక్ చేస్తోంది.ఆమె కళ్లు మాట్లాడతాయి. ఆమె చిరునవ్వు కోటి భావాలను పలికిస్తుంది. పుష్కర కాలం క్రితం విక్రమ్ 'నాన్న' సినిమాలో చిట్టి పాపగా మనందరి హృదయాలను కొల్లగొట్టిన ఆ చిన్నారి ఇప్పుడు గ్లోబల్ బాక్సాఫీసును షేక్ చేస్తోంది. రణ్‌వీర్‌సింగ్ సరసన 'ధురంధర్'లోయలినాగా మెప్పించి.. ఇప్పుడు తెలుగులో 'యూఫోరియా'తో పలకరించబోతున్న సారా అర్జున్ సినీ ప్రస్థానం ఇది.

ప్రస్తుతం దేశవ్యాప్తంగా ధురంధర్ సృష్టిస్తున్న ప్రభంజనం అంతా ఇంతా కాదు. రూ.1,300 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ స్పై థ్రిల్లర్‌లో సారా నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. 'జీవితంలో ప్రతి ఒక్కరికీ ఒక యూఫోరిక్ (అత్యంత ఆనందకరమైన) క్షణం ఒకటి ఉంటుంది. నాకు మాత్రం ధురంధర్ సినిమా చూసి అమ్మానాన్నలు కన్నీరు పెట్టుకున్న రోజు అది. నేను చదువులో టాపర్‌గా వచ్చినప్పుడు కూడా వారు అంతలా ఎమోషనల్ కాలేదు. నావల్ల వారు గర్వంగా ఫీలవడం నా కెరీర్‌లో బిగ్గెస్ట్ అచీవ్‌మెంట్" అని చెప్పుకొచ్చింది సారా.

వారసత్వం ఉన్నా తప్పని ఆడిషన్..సారా తండ్రి రాజ్ అర్జున్ విలక్షణ నటుడిగా పేరు తెచ్చుకున్నా, ఆమెకు అవకాశాలు వెతుక్కుంటూ రాలేదు. రణ్‌వీర్‌సింగ్ వంటి స్టార్ సరసన నటించే అవకాశం కోసం ఆరు రౌండ్ల కఠినమైన ఆడిషన్ ఎదుర్కోవాల్సి వచ్చింది. క్యాస్టింగ్ డైరెక్టర్ ముకేశ్ ఛాబ్రా వద్ద తాను ఏ సినిమాకు ఆడిషన్ ఇస్తుందో కూడా తెలియకుండానే పెర్ఫార్మ్ చేసి ఈ పాత్రను దక్కించుకుంది. స్టార్ కిడ్ అయినప్పటికీ ప్రతిభను నిరూపించుకుంటేనే అవకాశాలు వస్తాయని సారా నమ్ముతుంది. దిగ్గజాల నీడలో శిక్షణ..ఐదేళ్ల వయసులోనే మణిరత్నం, విక్రమ్ వంటి దిగ్గజాలతో పని చేసిన అనుభవం సారాకు ఉంది. 'నాకు విక్రమ్ ఇప్పటికీ 'విక్రమ్ అప్పా'నే. మణిరత్నం సెట్‌లో క్రమశిక్షణ, ఐశ్వర్యరాయ్ ఆత్మీయత నన్ను నటిగా తీర్చిదిద్దాయి. పొన్నియన్ సెల్వన్‌లో ఐశ్వర్యరాయ్ (నందిని) చిన్నప్పటి పాత్ర చేయడం నా కెరీర్‌ను మలుపుతిప్పింది. ఆ వయసులోనే ఎటువంటి భయం లేకుండా భావాలను పలికించడం వల్ల ఇప్పుడు కెమెరా ముందు నటిస్తున్నప్పుడు నాకు ఎటువంటి జంకు ఉండదు' అని సారా తన చిన్నప్పటి అనుభవాలను గుర్తుచేసుకుంది.తెలుగులో మరిన్ని సాహసాలు..సారా దృష్టి ప్రస్తుతం టాలీవుడ్ సెన్సేనల్ డైరెక్టర్ గుణశేఖర్ తెరకెక్కిస్తున్న 'యూఫోరియా'పైనే ఉంది. 'పొన్నియన్ సెల్వన్ తర్వాత విదేశాలకు వెళ్లి సినిమా కోర్సు చేయాలనుకున్నాను. కానీ, యూఫోరియా స్క్రిప్ట్ నా ఆలోచనను మార్చేసింది. ఒక నటిగా నాలోని తపనను ఈ కథ గుర్తించింది. ఇది కేవలం గ్లామర్ సినిమా కాదు, ఒక బలమైన కథ' అని సారా చెప్పుకొచ్చింది. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది.

వివాదాలపై స్పష్టత..ధురంధర్ సినిమాలో తనకంటే పెద్దవాడైన రణ్‌వీర్‌సింగ్‌తో రొమాంటిక్ కెమిస్ట్రీపై జరుగుతున్న చర్చలపై సారా చాలా పరిణితితో సమాధానమిచ్చింది. 'కథలో పాత్రల మధ్య వయసు అంతరం ఏంటనేది స్పష్టంగా ఉంది. అది ఆ స్టోరీ డిమాండ్. స్క్రిప్ట్ ప్రకారం ఆ బంధం జస్టిఫైడ్ అని నేను భావిస్తున్నాను. నటిగా పాత్ర ప్రాధాన్యతనే నేను చూస్తాను' అని స్పష్టం చేసింది. 'ధురంధర్ 2'లో తన పాత్ర మరింత

### చదువు.. కెరీర్ బ్యాలెన్స్

చాలామంది చైల్డ్ ఆర్టిస్టులు చదువును మధ్యలోనే ఆపేస్తుంటారు. కానీ సారా విషయంలో అది పూర్తిగా భిన్నం. షూటింగ్ స్పాట్‌లో కూడా ఆమె పుస్తకాలతోనే కనిపిస్తుంది. ఆమెకు ఫిలాసఫీ, వరల్డ్ సినిమాపై మంచి అవగాహన ఉంది. అందుకే ఆమె విదేశాలకు వెళ్లి సినిమా కోర్సు చేయాలని భావించింది. అయితే, గుణశేఖర్ వంటి దర్శకులు ఆమెలోని టాలెంట్‌ను గుర్తించి 'యూఫోరియా' వంటి బలమైన కథలతో ఆమెను ఇక్కడే ఆపగలిగారు.

### అవార్డుల పంట..

సారా 'నాన్న' సినిమాకే కాదు, 'సైగల్' వంటి చిత్రాలకు కూడా అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకుంది. ఉత్తమ బాలనటిగా విజయ్ అవార్డులు, సైమా అవార్డులు అందుకున్న సారా.. ఇప్పుడు హీరోయిన్‌గా కూడా అవార్డుల రేసులో నిలవడానికి సిద్ధమవుతోంది.

### బహుభాషా నైపుణ్యం..

ఇతర భాషల్లో నటించే మహిళా నటులు చాలా మంది తమ పాత్రకు డబ్బింగ్ చెప్పుకోవడానికి ఇబ్బంది పడతారు. కానీ సారా... చిన్నప్పటి నుంచే హిందీ, తమిళం, తెలుగు భాషలపై పట్టు సాధించింది. ముంబైలో పుట్టి పెరిగినప్పటికీ దక్షిణాది సినిమాల్లో నటించేటప్పుడు ఆయా భాషల్లోని యాసను పట్టుకోవడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. 'పొన్నియన్ సెల్వన్' షూటింగ్ సమయంలో ప్రాచీన తమిళ పదాలను ఉచ్ఛరించేందుకు ఆమె చేసిన కృషిని చూసి మణిరత్నం సైతం ఆశ్చర్యపోయారు.